

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 312 | మంగళవారం 16 సెప్టెంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-

# రెవెన్యూ శాఖల పనితీరుపై సీఎం అసంతృప్తి

**ఎన్ని సార్లు చెబుతున్నా ప్రజలకు సంతృప్త స్థాయిలో సేవలు అందించటం లేదు**

**రెండు నెలల్లో 100 శాతం అన్ని ఫైళ్లు ఆన్ లైన్ లో ఉండాల్సిందే.. గత పాలకుల వల్ల రాష్ట్రం చాలా కోల్పోయింది**

**నేను, పవన్ కల్యాణ్ శాంతిభద్రతలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం**

**30 శాతం క్రైమ్ రేట్ తగ్గించే లక్ష్యంతో జిల్లా ఎస్పీలు, కలెక్టర్లు పనిచేయాలి**

**జీఎస్టీ సంస్కరణలతో రాష్ట్ర ప్రజలకు రూ.8 వేల కోట్ల లబ్దిల.. ప్రభుత్వ సేవలకు రేటింగ్స్**

**టెక్నాలజీ వినియోగంపై మంత్రులు, అధికారులు కలెక్టర్లకు శిక్షణ.. రెండో రోజు కలెక్టర్ల కాన్ఫరెన్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు**




**(అంకుశం ప్రతినిధి, అమరావతి, సెప్టెంబర్ 16):**

అభ్యంతరాల్లేని భూములను రెగ్యులరైజ్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం ఐదో బ్లాకులో రెవెన్యూ, భూములు, ఆదాయార్జన శాఖలపై కలెక్టర్ల సదస్సులో సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."రెవెన్యూ విభాగానికి వచ్చే ఫిర్యాదుల్లో 70 శాతం మేర ఆర్ఓఆర్ కు సంబంధించిన ఫిర్యాదులే ఉన్నాయి. గత పాలకుల తప్పులతో ఈ స్థాయిలో రెవెన్యూ, భూ వివాదాల ఫిర్యాదులు - మిగతా2లో



## తిరుమల వెంకన్నఆలయంలో ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం





**అంకుశం న్యూస్ తిరుమల సెప్టెంబర్ 16**

తిరుమల శ్రీవారి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. ఆలయ అర్చకులు, అధికారులు, సిబ్బంది ఆలయ శుద్ధి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ మీడియాతో మాట్లాడుతూ సెప్టెంబరు 24 నుండి అక్టోబరు 02వ తేదీ వరకు శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగనున్నాయని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లన్ని పూర్తి చేసినట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలు, ఉగాది, ఆణివార ఆస్థానం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆగమానుసారంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఆలయంలోని ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ప్రసాదాల పోటు, ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పుతోపాటు పూజాసామగ్రిని శుద్ధి చేసినట్టు తెలిపారు. కాగా, ఆలయంలో ఉదయం 6 నుండి ఉదయం 10 గంటల వరకు శుద్ధి కార్యక్రమాన్ని అర్చకులు ఆగమోక్తంగా నిర్వహించారు. ఈ సమయంలో స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి వేశారు. శుద్ధి పూర్తి అయిన అనంతరం నామకోపు, శ్రీ చూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆ తరువాత భక్తులను దర్శనానికి అనుమతించారు", అని తెలిపారు. పవిత్ర పరిమళ జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆ తరువాత భక్తులను దర్శనానికి అనుమతించారు", అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, పలువురు బోర్డు సభ్యులు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, ముఖ్య నిఘా మరియు భద్రతాధికారి మురళీకృష్ణ, తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఆర్డీటీ ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్‌ను సీఎం చంద్రబాబే పరిష్కరించాలి

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ**



**(అంకుశం ప్రతినిధి, అమరావతి, సెప్టెంబర్ 16):**

రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) ఎఫ్‌సీఆర్ఏను రెన్యూవల్ చేయించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయం వల్ల రాయలసీమ జిల్లాలతో పాటు తెలంగాణలోని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో విద్య, వైద్య సేవలతో పాటు ఇతర అభివృద్ధి పనులు నిలిచిపోయే పరిస్థితి నెలకొంది. దీంతో ఆయా సంస్థలోని వివిధ విభాగాల్లో పని చేస్తున్న వేలాది మంది ఉపాధి కోల్పోయే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవ తీసుకొని కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ చేయించాలని కె.రామకృష్ణ డిమాండ్ చేశారు.

## గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో కలిసి తిరుమల వెంకన్నను దర్శించుకున్న సానా సతీష్

### ఆశీర్వదించిన ఆలయ వేద పండితులు

**అంకుశం ప్రతినిధి తిరుమల సెప్టెంబర్ 16**

తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ దంపతులతో కలిసి రాజ్యసభ సభ్యులు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సానా సతీష్ బాబు కుటుంబం దర్శించుకుంది తిరుమలకు చేరుకున్న గవర్నర్ అబ్దుల్ నజీర్ కు టీటీడీ ఈవో అశోక్ కుమార్ తదితర అధికారులు ఘన స్వాగతం పలికారు అనంతరం ఉదయం స్వామివారిని గవర్నర్ అబ్దుల్ నజీర్ కుటుంబం సానా సతీష్ బాబు కుటుంబం దర్శనం చేసుకున్నారు దర్శనం అనంతరం వేద పండితులు ఆశీర్వదించగా టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు శ్రీవారి ప్రసాదాన్ని అందజేశారు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని రాష్ట్రంలో అందరికీ మంచి జరగాలని ఆ వెంకటేశ్వరుని ప్రార్థించినట్లు గవర్నర్ తెలిపారు







## సామాన్య కార్యకర్త నుంచి.. అత్యున్నత స్థాయికి

- నరేంద్రమోడీ 75వ పుట్టిన రోజు
- ప్రస్తుతం నరేంద్ర మోడీ పేరు ప్రపంచవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తోంది
- ఒక సామాన్య ప్రచారకర్త నుంచి గుజరాత్ ముఖ్యమంత్రిగా ఆ తర్వాత దేశ ప్రధానమంత్రి వరకు ఆయన ప్రయాణం చాలా స్ఫూర్తిదాయకం.
- ప్రధానమంత్రి మోడీ 1950 సెప్టెంబర్ 17న గుజరాత్‌లోని వాద్‌నగర్ అనే చిన్న పట్టణంలో జన్మించారు

# రెవెన్యూ శాఖల పనితీరుపై సీఎం అసంతృప్తి






-మొదటిపేజీ తరువాయి

వచ్చాయి. రీసర్వే చేసి ఈ రికార్డులను సరి చేయాలి. నిర్దేశిత గడువులోగా వీటిని ప్రక్షాళన చేయాలి. వివిధ ధృవీకరణ పత్రాలకు సంబంధించి ఆఫీసుల చుట్టూ తిరిగే పరిస్థితి రాకూడదు. కులం ఎవరిదీ మారిపోదు దానిని శాశ్వత ప్రాతిపదికన ఇవ్వాలి. నివాస, వయో ధృవీకరణ కోసం ప్రతీ ఏటా జారీ చేయొచ్చు. జీఎస్టీ 2.0 సంస్కరణల వల్ల రాష్ట్ర ప్రజలకు రూ.8 వేల కోట్ల మేర ప్రయోజనం ప్రతీ ఏటా కలుగుతుంది. తిరుపతి ఎర్రచందనం డిపో సీసీ టీవీలను ఏర్పాటు చేసి పర్యవేక్షించండి. వివిధ ప్రభుత్వ శాఖలు అందించే సేవలకు ఇకపై రేటింగ్స్ ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. క్వాంటం వ్యాలీ, వాట్సప్ గవర్నెన్స్, డేటా లేక్, ఆర్టీజీఎస్ లెన్స్, అవేర్ 2.0 అంశాలపై సీఎం సమీక్షించారు. పాలనలో టెక్నాలజీ వినియోగంపై జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."కొన్ని ప్రభుత్వ శాఖల పనితీరు మరింతగా మెరుగు పడాల్సి అవసరం ఉంది. గతంతో పోల్చుకుంటే కొన్ని శాఖల పనితీరు మెరుగు అయినా... రెవెన్యూ లాంటి శాఖల పనితీరు మరింత బాగుపడాల్సి ఉంది. ఎన్ని సార్లు చెబుతున్నా రెవెన్యూ శాఖ ప్రజలకు సంతప్త స్థాయిలో సేవలు అందించటం లేదు. ఈ పరిస్థితుల్లో అన్ని ప్రభుత్వ సేవల్ని రేటింగ్ చేయాలని నిర్ణయించాం. కలెక్టర్లు చూసే దస్త్రాల క్వాలిటీ ఎంత ఉందో కూడా తనిఖీ చేస్తాం. సీనియర్ అధికారులు కూడా తమ పని విధానం మార్చుకోవాలి. ఇకపై తమ తమ శాఖలకు సంబంధించిన క్షేత్ర స్థాయి సమాచారం కోసం పదే పదే కలెక్టర్లను నివేదికలు అడిగే పరిస్థితి రాకూడదు. ఆర్టీజీఎస్ నుంచి అవసరమైన మేరకు నివేదికలు తీసుకోవాలి. దానికి అనుగుణంగా క్షేత్ర స్థాయిలో పని చేయించాలి. ఉన్నతాధికారులు కలెక్టర్లను రిపోర్టులు కోరుతూ ఉండడం వల్ల పనులు ముందుకు కదలడం లేదనే విమర్శలు వస్తున్నాయని... ఇకపై ఇలాంటి వాటికి చెక్ పెట్టాలి. ఆ కాలం ముగిసింది." అని చంద్రబాబు స్పష్టం చేశారు. రెండు నెలల్లో 100 శాతం అన్ని ఫైళ్లు ఆన్ లైన్ లో ఉండాల్సిందే. మానుప్యులేషన్ లేకుండా ఫోరెన్సిక్ ఆడిటింగ్ లాంటివి కూడా తీసుకువస్తాం. నెక్సట్ జెన్ టెక్నాలజీ వైపు మనం ముందడుగు వేయాలి. ఆర్టీజీఎస్ ద్వారా అవేర్ వ్యవస్థను ఏర్పాటు చేశాం. దీని ద్వారా 42 రకాల సమాచారం కలెక్టర్లకు అందుతోంది. నవంబరు నెలలోగా డేటా లేక్ పూర్తిగా అందరికీ అందుబాటులోకి వస్తుంది. వచ్చే కలెక్టర్ల సదస్సు నాటికి ఏయే జిల్లాలు ఎక్కడెక్కడ తమ పనితీరు మెరుగుపరుచుకోవాలో కూడా రియల్ టైమ్ లో చెప్పేలా వ్యవస్థను తీర్చిదిద్దుతున్నాం.

# రాష్ట్ర వ్యాప్తంగా పడకేసిన నీటిపారుదల ప్రాజెక్టులు....

- మోదీ కనుసన్నల్లో అమిత్‌షా ఆదేశాలతోనే రాష్ట్రంలో పాలన....
- ఆపరేషన్ బుడమేరు సాధించేవరకు పోరాడతాం...
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ
- ఆపరేషన్ బుడమేరు సాధనకై విజయవాడలో నిరసన ధర్నా





**అంకుశం ప్రతినిధి విజయవాడ సెప్టెంబర్ 16:** బుడమేరు ముంపుతో ప్రతిసారి లక్షలాది ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని, ఇంకెప్పుడు ఆపరేషన్ బుడమేరు చేపడతావు చంద్రబాబు అంటూ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ నిలదీశారు. ఆపరేషన్ బుడమేరు అమలు చేయాలని, వరద ముంపు నివారణ చర్యలు చేపట్టాలని సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు పార్టీ ఎన్టీఆర్ , కృష్ణా, ఏలూరు జిల్లాల సమితి ఆధ్వర్యంలో మంగళవారం విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద ముంపు బాధితులతో నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ అధ్యక్షతన వహించగా, నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు వక్తలను వేదికపైకి ఆహ్వానించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన కె రామకృష్ణ మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా బుడమేరు సమస్య నెలకొని ఉంది ఈ సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వ పాలకులపై ఉందని పేర్కొన్నారు. ప్రజలకు మేలు చేసే సమస్యను పరిష్కరించాలని కమ్యూనిస్టులు బాధ్యత తీసుకుని పలు రూపాల్లో ప్రభుత్వాలు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. బుడమేరు ముంపు సమయంలో నివారణ చర్యలు చేపట్టేందుకు సీఎం చంద్రబాబు కలెక్టరేట్‌లో బస్సులో ఉండి అధికారులకు పలు ఆదేశాలు చేశారని, ఆ సమయంలో ముంపు తీవ్రతను ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. శాశ్వత పరిష్కారానికి అపరేషన్ బుడమేరు చేపడతామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ముంపు ప్రభావంతో రూ 800కోట్లు నష్టం వాటిల్లిందని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ వ్రాసినట్లు తెలిపారు. ఈ రోజు కేంద్రం నుంచి ఒక్క రూపాయి రాలేదని స్పష్టం చేశారు. నిధులు కొరత వలన బుడమేరు ఆధునీకరణ పనులు చేపట్టలేక పోతున్నామని నీటిపారుల మంత్రి సానుకూలంగా స్పందించి వాస్తవాన్ని తెలియజేశారని తెలిపారు. రాష్ట్రంలోను కేంద్రంలోను తామే అధికారంలో ఉన్నామని, డబల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమని ప్రచారం చేచుకుంటున్న టీడీపీ, జనసేన, బీజేపీ ఎమ్మెల్యేలు, ఏంపీలకు సమస్యలు పట్టవా...? డబుల్ ఇంజన్ ఏమైందని నిలదీశారు. . అనంతరపురంలోని ఆర్‌డీటీ స్వచ్ఛంద సంస్థ లక్షలాది పేదలకు విద్య, వైద్య, ఆర్థికంగా సేవలందిస్తుంటే మతం ముద్ర వేసి నిధులు రాకుండా మోదీ ప్రభుత్వం ఆపివేసిందన్నారు. ఈ అంశంపై సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, మత ప్రచారం కోసం నిధులు ఖర్చుచేస్తున్నారని మోదీ చెప్పడం జరిగిందని చంద్రబాబు అనడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో ఏం జరిగుతుందో తమకు తెలియదా..? అయితే రాష్ట్రాన్ని పాలించేది చంద్రబాబు, లోకేష్ కాదా...? మోదీ కనుసన్నల్లో అమిత్‌షా ఆదేశాలతోనే పాలన చేస్తున్నారా..? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని, బుడమేరు ఆధునీకరణ పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టి సంవత్సరంలోపు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అమరావతి మోజులో విజయవాడకు నష్టం చేయాలని చూస్తే సహించబోమని, ఆపరేషన్ బుడమేరును ఖచ్చితంగా సాధించి తీరతామని, సాధించే వరకు పోరాడతామని స్పష్టం చేశారు. పార్టీ కేంద్ర సమితి కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ మాట్లాడుతూ గత కమ్యూనిస్టు పాలనలో అప్పటి మేయర్‌గా ఉన్న టి వెంకటేశ్వరరావు బుడమేరు సమస్య పరిష్కారానికి పలు ఆలోచనలు, ప్రణాళికలు చేపట్టి పెద్దఎత్తున చర్యలు చేపట్టారని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత అంశాలను ప్రక్కన పెట్టి అభివృద్ధి పేరుతో ప్రజలను ప్రక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు.. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ హైడ్రా తరహాలో అపరేషన్ బుడమేరు చేపడతామని సీఎం చంద్రబాబు సంవత్సరం క్రితం మాట ఇచ్చారని నేటి వరకు అమలకు నోచుకోకపోవడంపై మండిపడ్డారు. వరద వచ్చిన ప్రతిసారి నష్టపోకుండా శాస్త్రీయమైన పద్ధతిలో బుడమేరు పనులు చేపట్టి విజయవాడ ప్రజలను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఇప్పటికే పలు వరదలతో నష్టపోతున్న పరిస్థితి ఉంటే బనకచర్ల ప్రాజెక్టు చేపట్టి కృష్ణానదికి వచ్చిన నీరును కర్నూలుకు తరలిస్తామని చంద్రబాబు ఆలోచనలు అమాయకంగా ఉన్నాయన్నారు. ఈ చర్యతో విజయవాడ మరింతగా వరదలో మునిగిపోవాలని చంద్రబాబు కంఖణం కట్టుకున్నట్లు ఉందని . ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ . ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం ప్రధాన కార్యదర్శి పి జమలయ్య, సీపీఐ కృష్ణాజిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు, ఏలూరు జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య తదితరులు ప్రసంగించారు. విజయవాడ నగర సహాయ కార్యదర్శి లంకా దుర్గారావు వందన సమర్పణతో సభను ముగించారు. ఈ నిరసన ధర్నాలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్రబాబు, పార్టీ కృష్ణాజిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్, ఏలూరు సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, మహిళా సమాఖ్య నాయకులు పంచదర్లా దుర్గాంబ తదితరులతో పాటు మూడు జిల్లాల నుండి బుడమేరు బాధితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# సామాన్య కార్యకర్త నుంచి.. అత్యున్నత స్థాయికి



**గాంధీనగర్ :** ప్రపంచ యవనికపై అగ్రరాజ్యం అమెరికా విధించిన ఆంక్షలను తట్టుకుంటూ భారతదేశం సగర్వంగా తలెత్తుకుని నిలబడింది. మరిన్ని దేశాలకు ఆదర్శంగా నిలిచింది.. దీనికి కారణం భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ అని అంటారు రాజకీయ విశ్లేషకులు. ప్రస్తుతం నరేంద్ర మోడీ పేరు ప్రపంచవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తోంది. ప్రపంచంలోని అత్యంత ప్రసిద్ధ నాయకులలో ఒకరిగా పరిగణించబడే ప్రధాని మోడీ సెప్టెంబర్ 17, 2025న తన 75వ పుట్టిన రోజును జరుపుకోనున్నారు. ఒక సామాన్య ప్రచారకర్త నుంచి గుజరాత్ ముఖ్యమంత్రిగా ఆ తర్వాత దేశ ప్రధానమంత్రి వరకు ఆయన ప్రయాణం చాలా స్ఫూర్తిదాయకం. ప్రధానమంత్రి మోడీ 1950 సెప్టెంబర్ 17న గుజరాత్‌లోని వాద్‌నగర్ అనే చిన్న పట్టణంలో జన్మించారు. ఆయన బాల్యం అత్యంత పేదరికంలో గడిచింది. ఆయన తండ్రి దామోదర్‌దాస్ ముల్చంద్ మోడీతో కలిసి వాద్‌నగర్ రైల్వే స్టేషన్‌లో టీ అమ్మేవారు. ఆయన తల్లి హీరాబెన్ ఒక సాధారణ గృహిణి. నలుగురు తోబుట్టువుల్లో మూడవ సంతానం ప్రధాని మోడీ. రేపు ప్రధాని మోడీ పుట్టిన రోజు సందర్భంగా అరుదైన ఫోటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ప్రధానమంత్రి మోడీ చిన్నప్పటి నుంచి చాలా ఆశయంతో ఉండేవారని.. దేశానికి ఏదైనా సేవ చేయాలనే కల కనే వారని మోడీ పాఠశాల స్నేహితులు చెబుతున్నారు. ఆయనకు పుస్తకాలు చదవడం అంటే చాలా ఇష్టం. పాఠశాలలో చర్చా పోటీల్లో పాల్గొనేవారు. స్థానిక లైబ్రరీలో గంటల తరబడి చదువుతూ గడిపేవారు. ఆయనకు చిన్నప్పటి నుంచి ఈత కొట్టడం కూడా ఇష్టం.భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో కూడా ప్రధానమంత్రి ప్రజాదరణ పెరిగింది. ఈ ఏడాది జూలైలో విడుదలైన ఆమోద రేటింగ్ జాబితాలో డెమోక్రటిక్ నాయకుడు అగ్రస్థానంలో నిలిచారు. గత 11 సంవత్సరాలలో ప్రధానమంత్రి మోడీ అనేక జాతీయ, అంతర్జాతీయ వేదికలపై దేశాన్ని సగర్వంగా నిలబెట్టారు. నరేంద్ర మోడీ జీవిత కథ.. పోరాటం, అంకితభావం స్ఫూర్తిదాయకమైన గాథ అని చెప్పవచ్చు. ఆయన తన అసాధారణ నాయకత్వం, గొప్ప వ్యక్తిత్వంతో భారతదేశానికి కొత్త దిశానిర్దేశం చేసిన నాయకుడు. ఆయన నాయకత్వ సామర్థ్యం, ??దార్శనికత ,ప్రజా మద్దతు ఆయనను ప్రభావవంతమైన నాయకుడిగా మార్చాయి. తన నిర్ణయాలకు కట్టుబడి ఉండి.. తన లక్ష్యాలను సాధించడానికి కష్టపడి పనిచేసే బలమైన నాయకుడు. ఆయన నాయకత్వ సామర్థ్యం ఆయన్ని మన దేశంలో మాత్రమే కాదు ప్రపంచంలో అత్యంత ప్రభావవంతమైన నాయకులలో ఒకరిగా నిలబెట్టిందిప్రధానమంత్రి భారతదేశ భవిష్యత్తు గురించి శ్రద్ధ వహించే దార్శనిక నాయకుడు. ఆయన అనేక ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను ప్రారంభించారు. వీటిలో స్వచ్ఛ భారత్ అభియాన్, డిజిటల్ ఇండియా , మేక్ ఇన్ ఇండియా మొదలైనవి ఉన్నాయి. ఇవి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి సహాయపడుతున్నాడు. ప్రజల నుంచి లభిస్తున్న విస్తృత మద్దతు, ప్రజాదరణ, ఆయన వ్యక్తిత్వ అఖండ ప్రభావం ఆయనను దృఢ సంకల్పం కలిగిన నాయకుడిగా మార్చాయి. కష్టమైన నిర్ణయాలను కూడా సులభంగా అమలు చేయగల నేర్పరి తనం ఆయన సొంతం. నరేంద్ర మోడీ నాయకత్వ సామర్థ్యం, ??దార్శనికత .. ప్రజా మద్దతు ఫలితంగానే అని చెప్పవచ్చు. ఆయన తన జీవితంలో అనేక సవాళ్లను ఎదుర్కొన్నారు. తన ప్రయాణంలో ఎదురైన ప్రతి సవాల్ ను ఆయన అధిగమించారు. ఈ లక్షణం మోడీ దృఢ సంకల్పానికి అద్దంగా నిలుస్తుంది.చిన్న వయసులోనే ఇంటిని వదిలి ప్రజా జీవితంలోకి ప్రవేశించిన నరేంద్ర మోడీ తన జీవితాంతం నిస్వార్థంగా దేశ సేవలోనే గడిపారు. ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్యం దేశంగా అగ్రస్థానంలో ఉన్న మన దేశాన్ని అభివృద్ధి బాటలో పయనించే విధంగా అనేక సంస్కరణలు చేపట్టారు. మన దేశంలో మాత్రమే కాదు ప్రపంచంలోని అగ్ర నాయకులు కూడా మోడీ నాయకత్వాన్ని ప్రశంసల వర్షంతో నింపేస్తున్న సంగతి తెలిసిందే.

## భక్తుల డబ్బు.. కల్యాణ మండపాల నిర్మాణానికి కాదు

**ఇంటర్నెట్ డెస్క్:** దేవాలయాలకు భక్తులు సమర్పించే డబ్బులు కల్యాణ మండపాల నిర్మాణానికి కాదని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. ఆలయ నిధులను ప్రభుత్వ నిధులుగా పరిగణించలేమంటూ మద్రాస్ హైకోర్టుకు చెందిన మదురై బెంచ్ ఇటీవల ఇచ్చిన తీర్పుపై స్టే విధించేందుకు నిరాకరించింది. తమిళనాడులోని ఐదు దేవాలయాలకు చెందిన నిధులతో రాష్ట్రంలోని వివిధ ఆలయాల ప్రాంగణాల్లో కల్యాణ మండపాల నిర్మాణానికి అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై పిటిషనర్లు మద్రాసు హైకోర్టును ఆశ్రయించారు. న్యాయస్థానం రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను కొట్టివేసింది. దీన్ని సవాలు చేస్తూ తమిళనాడు సర్కారు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది.

**ఆ ఇంటి అమ్మవారిలో రోజుకో రూపం..**

విచారణ సందర్భంగా జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన 'సుప్రీం' ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. "కల్యాణ మండపాల ఏర్పాటు కోసం భక్తులు తమ డబ్బును ఆలయాలకు ఇవ్వరు. ఆలయ అభివృద్ధి వంటి వాటికోసం ఇస్తుంటారు. ఒక ఆలయ ప్రాంగణంలో పెళ్లి జరుగుతుంటే.. అక్కడ అసభ్యకరమైన పాటలు ప్లే చేస్తుంటే.. అది సరైనదేనా?" అని ప్రశ్నించింది. ఆ డబ్బును విద్య, వైద్యం వంటి దాతృత్వ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తే బాగుంటుందని సూచించింది. తదుపరి విచారణను నవంబర్ 19కి వాయిదా వేసింది.

## 16వేల మంది విదేశీయులను దేశం నుంచి బహిష్కరించనున్న కేంద్రం..!



**ఇంటర్నెట్ డెస్క్:** దేశం నుంచి 16వేల మంది విదేశీయులను బహిష్కరించడానికి కేంద్రం చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. భారత్‌లో ఇటీవల అమల్లోకి వచ్చిన కొత్త వలస చట్టాల ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. నార్కోటిక్స్ రవాణా ఇతర నేరాలతో సంబంధమున్న దాదాపు 16,000 మంది విదేశీయులను దేశంలోని పలు ప్రాంతాల్లో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో అదుపులోకి తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం నిర్బంధ కేంద్రాల్లో ఉన్నవారందరినీ దేశం నుంచి బహిష్కరించడానికి హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పలు జాతీయ మీడియాల్లో వార్తలు వస్తున్నాయి. ఫోర్జరీ పత్రాలతో దేశంలో అక్రమంగా నివాసముంటున్న విదేశీయులకు కఠిన శిక్షలు విధించే కొత్త చట్టం సెప్టెంబర్ 2న అమల్లోకి వచ్చింది. వలసలు, విదేశీయుల చట్టం-2025గా వ్యవహరిస్తున్న దీనిని బడ్జెట్ సమావేశాల్లో పార్లమెంటు ఆమోదించగా.. ఏప్రిల్ 4న రాష్ట్రపతి ఆమోద ముద్ర వేశారు. నాలుగు పాత చట్టాల స్థానంలో ఇది అమల్లోకి వచ్చింది. ఇందులోభాగంగా తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో దేశంలోకి ప్రవేశించిన విదేశీయులకు కనిష్టంగా రెండేళ్లు, గరిష్టంగా ఏడేళ్ల వరకు జైలు శిక్ష.. రూ.లక్ష నుంచి రూ.10 లక్షల వరకు జరిమానా విధించే అవకాశం ఉంటుంది.

నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించినా.. భారత్‌లో పేదరికంలో మగ్గుతున్నవారు కోట్లాది మంది ఉన్నారు. పేదరికాన్ని అంతం చేయడానికి ప్రభుత్వాలు రూ.కోట్ల నిధులతో సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నా పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉంది. అయితే ఈ సమస్య పరిష్కారంలో అక్రమ వలసలు ప్రధాన అడ్డుగోడగా నిలుస్తున్నాయి. సరిహద్దు దేశాల నుంచి అక్రమంగా ప్రవేశించిన విదేశీయులు చట్టవిరుద్ధంగా ఉండడమే కాకుండా అసలైన లబ్ధిదారులకు అందాల్సిన సంక్షేమఫలాలను వీరు పొందుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్రం అమల్లోకి తీసుకువచ్చిన వలసలు, విదేశీయుల చట్టం ద్వారా వారిని దేశం నుంచి బహిష్కరించడానికి చర్యలు తీసుకుంటోంది.

## భారత్ నుంచి డీజిల్ దిగుమతులపై ఉక్రెయిన్ ఆంక్షలు



**న్యూఢిల్లీ :** భారతదేశం నుంచి చేసుకుంటున్న డీజిల్ దిగుమతులపై ఆంక్షలు విధించాలని ఉక్రెయిన్ నిర్ణయించింది, అక్టోబర్ 1 నుంచి ఇది అమలులోకి రానుంది. రష్యా నుంచి ముడి చమురుపై ఆధారపడటంపై ఆందోళనలు చెలరేగాయి. ఉక్రేనియా ఎనర్జీ కన్సల్టెన్సీ ఎన్‌కోర్ ప్రకారం.. ఉక్రేనియా భద్రతా సంస్థలు భారతదేశం నుంచి వచ్చే ప్రతి డీజిల్ దిగుమతిని రష్యా మూలమైన భాగాలను గుర్తించడానికి ప్రయోగశాల పరీక్షలు చేపట్టాలని ఆదేశించాయని కన్సల్టెన్సీ పేర్కొంది., శక్తి కన్సల్టెన్సీ ం-95 గతంలో ఈ వేసవిలో ఒక ప్రధాన ఉక్రేనియా చమురు శుద్ధి కర్మాగారం మూసివేయడం తో ఇంధన వ్యాపారులు విదేశీ సరఫరాదారులపై ఆధారపడవలసి వచ్చిందని పేర్కొంది. రష్యా ముడి చమురును గణనీయమైన పరిమాణంలో శుద్ధి చేసే దేశాల్లో భారతదేశం ఒకటి. ం-95 ప్రకారం, ఉక్రెయిన్ రక్షణ మంత్రిత్వ శాఖ కూడా ఒకానొక సమయంలో భారత్ నుంచి దిగుమతి చేసుకునే డీజిల్‌ను సేకరించింది. ఎందుకంటే ఇది సోవియట్ అనంతర సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నట్లు గుర్తించారు. ఎన్‌కోర్ గణాంకాల ప్రకారం, ఒక్క ఆగస్టులోనే ఉక్రెయిన్ దేశం భారత్ నుండి 119,000 టన్నుల డీజిల్‌ను దిగుమతి చేసుకుంది. ఆ నెలలో మొత్తం డీజిల్ దిగుమతుల్లో ఇది 18 శాతం వాటా అని రాయిటర్స్ నివేదించింది. 2022లో రష్యా పూర్తిస్థాయి దాడిని ప్రారంభించే ముందు, పరిమిత దేశీయ ఉత్పత్తిని భర్తీ చేయడానికి ఉక్రెయిన్ బెలారస్, రష్యా నుంచి ముడి చమురు, ఇంధన దిగుమతులపై ఎక్కువగా ఆధారపడింది. అయితే, యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఉక్రెయిన్ ప్రధానంగా పశ్చిమ ఐరోపాలోని దేశాలపై ఆధార పడుతోంది. ం-95 ప్రకారం, 2025 మొదటి అర్ధభాగంలో ఉక్రెయిన్‌లోకి మొత్తం డీజిల్ దిగుమతులు 13 శాతం తగ్గి, 2.74 మిలియన్ మెట్రిక్ టన్నులకు చేరుకున్నాయి. ఉక్రేనియా చమురు శుద్ధి కర్మాగారాలు, నిల్వ సౌకర్యాలను లక్ష్యంగా చేసుకుని రష్యన్ డ్రోన్ దాడులు, క్షిపణి దాడులు కొనసాగుతున్న క్రమంలో ఈ ఆంక్షలు వచ్చాయి.ఉక్రేనియా డ్రోన్లు రష్యా వాయువ్య ప్రాంతంలోని కిరిషి చమురు శుద్ధి కర్మాగారంపై ఆదివారం నాడు దాడి చేశాయి. ఇది దేశంలోనే అతి రిఫైనరీ. డ్రోన్ దాడులతో మంటలు చెలరేగాయని ఫ్రాన్స్ 24 నివేదించింది. సుర్గుట్నెఫ్టెగాజ్ లోని కిరిషినెఫ్టోర్గ్సిన్తేజ్ రిఫైనరీ రష్యాలోని అతిపెద్ద రెండు రిఫైనరీలలో ఒకటి. ఉక్రేనియా డోన్లు దాన్ని లక్ష్యంగా చేసుకున్నాయని రష్యన్ అధికారులు కూడా ధృవీకరించారు. ముడిచమురు శుద్ధి కర్మాగారంపై దాడి చేసినట్లు ఉక్రెయిన్ డ్రోన్ కమాండ్ పేర్కొంది. విజయవంతమైన దాడిని నిర్వహించామని స్పష్టం చేసింది.

# సాలకట్ల బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు - చైర్మన్ బీఆర్ నాయుడు

**- 24వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు స్వామివారికి పట్టు వస్త్రాల సమర్పణ.**

**- మొదటి విడతలో దళితవాడల్లో 1000 ఆలయాల నిర్మాణం**

**- టిటిడిపై తప్పుడు ప్రచారం చేస్తే క్రిమినల్ కేసులు**





**అంకుశం న్యూస్ తిరుమల సెప్టెంబర్ 16:** తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. తిరుమల అన్నమయ్య భవన్ లో మంగళవారం చైర్మన్ అధ్యక్షతన టిటిడి పాలక మండలి సమావేశం జరిగింది. అనంతరం ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను టీటీడీ ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ తో కలిసి చైర్మన్ మీడియాకు వివరించారు. సమావేశంలోని ముఖ్యాంశాలు: - తిరుమలలో శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 02వ తేదీ వరకు జరుగనున్నాయి. భక్తుల సౌకర్యార్థం విస్తృతంగా ఏర్పాట్లు చేపడుతున్నాం. ఈ నెల 23వ తేదీ సాయంత్రం 7 గంటలకు అంకురార్పణతో శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. సెప్టెంబర్ 24వ తేదీ సాయంత్రం 05.43 గం.ల- 06.15 గం.ల మధ్య మీన లగ్నంలో ధ్వజారోహణము నిర్వహించడం జరుగుతుంది .బ్రహ్మోత్సవాలలో భాగంగా సెప్టెంబర్ 24వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పిస్తారు. ముఖ్యమంత్రిగారి పర్యటన నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేపడుతున్నాం. అదే రోజు రాత్రి 9 గంటలకు శ్రీవారు పెద్దశేష వాహనంలో ముఖ్యమంత్రివర్యులు పాల్గొంటారు. సెప్టెంబరు 25వ తేదీన ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు పిఏసి- 5 శ్రీ వెంకటాద్రి నిలయాన్ని ప్రారంభిస్తారు. అదేవిధంగా 2026వ సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్లు, డైరీలను ముఖ్యమంత్రివర్యులు ఆవిష్కరిస్తారు. ఈ ఏడాది బ్రహ్మోత్సవాలకు ఇస్రో సహకారంతో శాట్ లైట్ ఆధారంగా భక్తుల సంఖ్యను గణన చేసేందుకు చర్యలు చేపట్టాం.

బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా పుష్పాలంకరణలు, వివిధ దేవతామూర్తుల ఆర్చిలు, ఎల్ఇడి తోరణాలు, అన్ని ప్రధాన కూడళ్ళలో పెద్ద ఎల్ఇడి స్క్రీన్‌లు ఏర్పాటు చేస్తున్నాం. బ్రహ్మోత్సల సందర్భంగా ఈ నెల 23వ తేదీ నుండి అక్టోబర్ 02వ తేదీ వరకు దివ్యాంగులు, వయోవృద్ధులు, ఎన్.ఆర్.ఐ, చిన్నపిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక దర్శనాలను రద్దు చేశాం. బ్రేక్ దర్శనాలు కేవలం ప్రోటోకాల్ ప్రముఖులకు మాత్రమే పరిమితం చేశాం. ప్రతి రోజు 8 లక్షల లడ్డూలను అందుబాటులో ఉంచుతున్నాం. ఈ నెల 28న గరుడ సేవ సందర్భంగా ఈ నెల 27వ తేదీ రాత్రి 9 గంటల నుండి 29వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు తిరుమలకు ద్విచక్ర వాహనాల రాకపోకలను రద్దు చేస్తున్నాం. అదేవిధంగా, అలిపిరి, శ్రీవారి మెట్టు నడక దారులు 28వ తేదీన రౌండ్ ద క్లాక్ తెరిచే ఉంటాయి. తిరుమలలోని రద్దీ ప్రాంతాల్లో అదనపు సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం. బ్రహ్మోత్సవాలలో చిన్న పిల్లలు తప్పిపోకుండా జియో ట్యాగింగ్ ఏర్పాటు చేస్తున్నాం. హైదరాబాద్‌కు చెందిన శ్రీ బద్రి వెంకటరెడ్డి, బద్రి విష్ణువర్ధన్ రెడ్డిలు గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం కాజా గ్రామంలో సర్వే నంబరు 141-2లో రూ.89.54 లక్షల విలువ చేసే 0.74 సెంట్ల స్థలాన్ని దాతలు టీటీడీకి విరాళంగా అందించారు. సదరు భూమిని స్వీకరించేందుకు ఆమోదం.- అదేవిధంగా, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు మొదటి దశలో రాష్ట్రంలోని దళిత వాడల్లో 1000 ఆలయాలను నిర్మించేందుకు నిర్ణయం. టిటిడిపై దుష్ప్రచారం చేసేవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. ఈ సమావేశంలో టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఎం.ఎస్.రాజు, శ్రీమతి పనబాక లక్ష్మి, నర్సిరెడ్డి, సదాశివరావు, శ్రీమతి జానకి దేవి, జంగా కృష్ణమూర్తి, శాంతా రామ్, శ్రీమతి సుచిత్ర ఎల్లా, శ్రీమతి రంగశ్రీ ఇతర బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రపంచం గుర్తించేలా విజయవాడ ఉత్సవ్ వేడుకలు





**- మంత్రులు సత్యకుమార్ యాదవ్, కొలుసు పార్థసారథి, ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడి**

**- నగరంలోని ఫార్చ్యూన్ మురళి హెూటల్లో విజయవాడ ఉత్సవ్ సన్నాహక సమావేశం**

**- విజయవాడ ఉత్సవాలను దిగ్విజయం చేయడంపై ప్రజాప్రతినిధుల చర్చలు**

**అంకుశం ప్రతినిధి విజయవాడ, సెప్టెంబర్ 16** :దేశవ్యాప్తంగానే కాదు ప్రపంచ వ్యాప్తంగా దసరా అంటే విజయవాడకు వెళ్లాలనిపించేలా విజయవాడ ఉత్సవ్ ఫెస్టివల్ నిర్వహిస్తామని, ఈ ఫెస్టివల్ ను విజయవంతం చేసేందుకు తమ వంతు సహకారం అందిస్తామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, సమాచార శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. సోసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని ఫార్చ్యూన్ మురళి హెూటల్లో మంగళవారం విజయవాడ ఉత్సవ్ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా మంత్రులతో పాటు పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య పాల్గొనగా, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ సభాధ్యక్షత వహించారు. విజయవాడ ఉత్సవ్ ను విజయవంతం చేసేందుకు ప్రజా ప్రతినిధులు, నగర ప్రముఖులు చర్చించారు. అలాగే సలహాలు , సూచనలు కూడా అందించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ కేక్ కట్ చేయగా ప్రజాప్రతినిధులు, నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్ , తంగిరాల సౌమ్య, శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), వసంత వెంకట కృష్ణ ప్రసాద్, కాగిత కృష్ణ ప్రసాద్, కామినేని శ్రీనివాస్, బోడే ప్రసాద్, వర్ల కుమార్ రాజా, యార్లగడ్డ వెంకట్రావు, వెస్ట్ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి పుల్లారావు, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తనయుడు బొండా సిద్దార్థ, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, మాజీ ఎమెల్సీ బుద్దా వెంకన్న, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, రాష్ట్ర పర్యాటక శాఖ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఎన్.టి.ఆర్. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, కె.డి.సి.సి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, రాష్ట్ర నాగవంశం సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణ, రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ పోతిన బాల కోటయ్య, రాష్ట్ర నగరాల సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరుపిళ్ల తిరుమలరావు, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, ఏపీ బిల్డింగ్ అదర్ కనస్ట్రక్షన్ వర్కర్స్ అడ్వయిజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, శాలివాహన సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ పేరెపి ఈశ్వర్, గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, ఎపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, విజయ డెయిరీ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు, ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షుడు సామినేని ఉదయ భాను, బిజెపి జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, జనసేన రాష్ట్ర నాయకులు అమ్మిశెట్టి వాసు లతో పాటు తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ కళలకు, సాంస్కృతిక రంగానికి రాజధాని విజయవాడ నగరం, విజయవాడ నగరానికి విజయవాడ ఉత్సవ్ తో ఆ పునర్వైభవం తీసుకువచ్చే విధంగా అందరితో కలిసి కృషి చేస్తామన్నారు. వైసిపి నాయకులు కుళ్లు రాజకీయాలు చేస్తున్నారని, అవి ఏమీ చేయలేవన్నారు. , బెజవాడ ఖ్యాతిని ఖండఖండాలకు తెలియజేసేలా విజయవాడ ఉత్సవ్ ను నిర్వహిస్తామన్నారు. ఈ ఫెస్టివల్ నిర్వహిస్తే నగరంలో వ్యాపార వర్గాలు బాగుంటాయని, మనీ సర్క్యులేట్ అవుతుందన్నారు. విజయవాడ నగర ప్రముఖులతో కలిసి సోసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ సంస్థ నెలకొల్పినట్లు తెలిపారు. అందులో తాను కూడా ఒక సలహా సంఘ సభ్యుడ్ని అని చెప్పారు. . అందరూ సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. అందరూ అన్ని కమిటీలో వుండి ఈ భారీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. సమయం తక్కువగా వున్నప్పటికీ కలిసికట్టుగా వుండి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. . ప్రతి ఏడాది ఉమ్మడి కృష్ణాజిల్లాలో రెండు ఫెస్టివల్ జరగాలన్నారు బందరులో బీచ్ ఫెస్టివల్, విజయవాడ లో విజయవాడ ఉత్సవ్ అన్నారు. దసరా ఉత్సవాల్లోనే కాకుండా సాధారణ రోజుల్లో వేలాది మంది భక్తులు వస్తున్నారు, అమ్మవారి భక్తులకు.. విజయవాడ నగరం ప్రాముఖ్యత , కళల రాజధాని, సాంస్కృతిక రాజధాని గురించి... చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు వినోదాన్ని, ఆధ్యాత్మకత పెంచేలా కార్యక్రమాలు చేపడుతామని ఎంపీ శివనాథ్ అన్నారు. గొల్లపూడిలో విజయవాడ ఎక్స్ పో, తుమ్మలపల్లి కళాక్షేత్రం, పున్నమి ఘాట్, సంగీత కళాశాలలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి ఆలయ అధికారులు, వేద పండితుల సలహాలు, సూచనలు తీసుకున్నట్లు తెలిపారు. మైసూర్ తరహాలో విజయవాడ ఉత్సవ్ ను నిర్వహించే విధంగా , విజయవాడ నగరాన్ని దీపకాంతులతో నింపనున్నట్లు చెప్పారు.

ఈ ఉత్సవాలకు భారత వైస్ ప్రెసిడెంట్ సి.పి రాధకృష్ణన్ ను పిలవాలనుకుంటున్నట్లు తెలిపారు. రోజ అంతరించిపోతున్నకళలతో పాటు, నిర్వీర్యంగగా ఉన్న కళలను జీవం తీసుకొస్తామన్నారు, లోకల్ టాలెంట్ కు ప్రాధాన్యం ఇస్తామన్నారు.. ఎగ్జిబిషన్ టిక్కెట్ అందరికీ అందుబాటులో 30 రూపాయలు పెడుతున్నట్లు తెలిపారు. , గొల్లపూడిలో దేవాదాయ శాఖ స్థలంలో నిర్వహించనున్న ఎగ్జిబిషన్ కు 56 రోజులకు 45 లక్షలు, రైతులకు 15 లక్షలు ఇచ్చినట్లు తెలపారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ విజయవాడ నగరాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దేందుకు ఈ ఉత్సవాలు దోహదపడతాయన్నార మంత్రి పార్థసారథి మాట్లాడుతూ విజయవాడ ప్రాశస్త్యాన్ని ప్రపంచానికి చాటేలా ఈ వేడుకలు నిర్వహిస్తుండటం సంతోషకరమన్నారు.తెలుగు ప్రజలు, ముఖ్యంగా ఎన్టీఆర్, కృష్ణ జిల్లా ప్రజలు అంతట ఉన్నారన్నారు.దేశ వ్యాప్తంగా విజయవాడ కనక దుర్గమ్మకి పేరుందనీ, ఆంధ్ర రాష్ట్రాన్ని దేశంలో మొదటి స్థానంలో నిలిపేందుకు చంద్రబాబు పని చేస్తున్నారన్నారు.ప్రపంచ స్థాయి నగరాలతో అమరావతిని అభివృద్ధి చేసేలా చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారనీ వెల్లడించారు. విజయవాడ ఉత్సవాల్లో అందర్నీ భాగస్వామ్యం చేయాలని సూచించారు. పర్యాటకులు, భక్తులు సేద తీరటానికి విజయవాడ అనువైన ప్రాంతంగా వుంటుందన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ విజయవాడ ఉత్సవ్ ను అడ్డుకోవటం ఎవరి వల్ల సాధ్యం కాదన్నారు. కనకదుర్గమ్మ, వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు వున్నాయన్నారు. పర్యాటకంగా విజయవాడ నగరం అభివృద్ధి చేసేందుకు చేస్తున్న కృషిని చూసి ఓర్వలేక వైసిపి నాయకులు అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ , తంగిరాల సౌమ్య, శ్రీరాం రాజగోపాల్ తాతయ్య , కాగిత కృష్ణ ప్రసాద్, వర్ల కుమార్ రాజా, కామినేని శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న మాట్లాడుతూ విజయవాడ ఉత్సవ్ ఫెస్టివల్ కు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. రాష్ట్రం దేశం నలుమూలల నుంచి జనం వచ్చేలా సకల ఏర్పాట్లు చేయటంతో పాటు, విజయవాడ చరిత్రలో ఈ వేడుకలు చిరస్థాయిగా ఉండేలా నిర్వహణ ఏర్పాట్లు జరగటం ఎంతో ఆనందంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు ఎమ్.ఎస్.బేగ్, బొప్పన భవకుమార్, ముమ్మనేని ప్రసాద్ లతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాల బుక్లెట్ విడుదల

**అంకుశం న్యూస్ తిరుమల సెప్టెంబర్ 16:** తిరుమల అన్నమయ్య భవనంలో మంగళవారం జరిగిన టీటీడీ బోర్డు సమావేశం సందర్భంగా టీటీడీ చైర్మన్ బీ.ఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, బోర్డు సభ్యులు కలిసి శ్రీవారి బ్రహ్మోత్సవాల బుక్లెట్-2025ను విడుదల చేశారు. తిరుమలలో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 02 వరకు జరుగనున్నాయి. సెప్టెంబర్ 23న అంకురార్పణం, సెప్టెంబర్ 24న ధ్వజారోహణం, సెప్టెంబర్ 28న గరుడవాహనం, అక్టోబర్ 2న చక్రస్నానం జరుగనున్నాయి.



## క్వాంటం భవనాల డిజైన్లపై కలెక్టర్ల అభిప్రాయం కోరిన సీఎం




**(అంకుశం ప్రతినిధి, అమరావతి, సెప్టెంబర్ 16):** కలెక్టర్ల కాన్ఫరెన్సులో క్వాంటం వ్యాలీ భవనాల డిజైన్లను ప్రదర్శించారు. ఆ భవనాలపై కలెక్టర్ల అభిప్రాయాలను సీఎం కోరారు. భవిష్యత్తులో 3 వేల క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ల ఏర్పాటుకు వీలుగా కార్యాలయ స్థలం అందుబాటులోకి రానున్నట్టు చంద్రబాబు వెల్లడించారు. 80 వేలమంది పని చేసేలా క్వాంటం వ్యాలీ భవనాల నిర్మాణం చేపడుతున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు.

## కలెక్టర్ల సదస్సులో జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ జిల్లా ఎస్పీ పి జగదీష్



**అంకుశం ప్రతినిధి అమరావతి సెప్టెంబర్ 16:** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కలెక్టర్ల సదస్సు రెండవ రోజురాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన రెండవ రోజు కలెక్టర్ల సదస్సులో పాల్గొన్న అనంతపురము జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ మరియు జిల్లా ఎస్పీ పి. జగదీష్ . ఈ సందర్భంగా సీఎం అన్ని జిల్లాల కలెక్టర్లకు, ఎస్పీలకు దిశా నిర్దేశం చేశారులిఅనంతపురం జిల్లా అభివృద్ధి కలిసికట్టుగా చేయాలని కలెక్టర్ ఎస్పీలు సమన్వయంతో ఐకమత్యంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కలిసికట్టుగా ముందుకెళ్లాలని సూచించారుజిల్లా అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు

## ఏసీఏ వైస్ ప్రెసిడెంట్ గా బండారు నరసింహారావు ఏకగ్రీవంగా ఏన్నిక

**- అభినందనలు తెలిపిన ఏసీఏ ప్రెసిడెంట్ ఎంపీ కేశినేని శివనాథ్, సెక్రటరీ, రాజ్యసభ సభ్యులు సానా సతీష్**






**అంకుశం ప్రతినిధి విజయవాడ సెప్టెంబర్ 16:** ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా గుంటూరుకి చెందిన న్యూ క్రికెట్ క్లబ్ మెంబర్ సభ్యుడిగా వున్న బండారు నరసింహారావు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా ఏసీఏ అధ్యక్షుడు ఎంపీ కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్ బాబు, ఏసీఏ కమిటి సభ్యులు, అపెక్స్ సభ్యులు వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన బండారు నరసింహారావు కి శుభాకాంక్షలు తెలిపారు. ఏసీఏ ఎన్యూవల్ జనరల్ బాడీ మీటింగ్ -2 మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగింది. ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి నిమ్మగడ్డ రమేష్ కుమార్ వైస్ ప్రెసిడెంట్ గా బండారు నరసింహారావు ఎన్నికైనట్లు ధృవీకరించారు. తనని ఏసీఏ వైస్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు బండారు నరసింహారావు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), కార్యదర్శి, రాజ్యసభ ఎంపి సానా సతీష్ బాబు, ఏసీఏ కమిటీ సభ్యులతో పాటు అపెక్స్ మెంబెర్స్ అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రి పుట్టినరోజు అనాధ ఆశ్రమం లో అన్నదానం, వృద్దులకు దుప్పట్లు పంపిణీ



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 16:** ధర్మవరంనియోజకవర్గం అభివృద్ధి రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి దిశలో దారిచూపుతున్నరాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్యకుమార్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ మంగళవారం ధర్మవరం మండలం గొట్లూరు అనాధ ఆశ్రమం లో బీజేపీ నాయకులు జి. ముత్యాల గౌడ్, ఆధ్వర్యంలో అన్నదానంమరియు దుప్పట్లు అందజేశారు . ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు డోలా రాజా రెడ్డి అంబటి సతీష్ కుమార్,ఓమ్ కార్ గౌడ్, రమణా రెడ్డి, శంకర్ చంద్ర, ఒంటెరు శ్రీ నివాస రెడ్డి, చరణ్ రెడ్డి, గిరి, ఆదిరెడ్డి, సత్య, ఈశ్వర్, సాయి తదితరులు బీజేపీ అభిమానులు, మిత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జి. ముత్యాలు గౌడ్ మాట్లాడుతూ మంత్రి పుట్టినరోజు అన్నదానం చేయడం అపూర్వమైనదని ప్రజా సమస్యల పరిష్కారం, వైద్య రంగంలో పురోగతి, యువతకు అవకాశాల కల్పన వంటి అంశాలలో ఆయన కృషి అందరికీ ఆదర్శమని తెలిపారు. ఇలాంటి నాయకుడు మనకు దొరకడం అదృష్టకరమని, ఆయన ఆశీస్సులతో ధర్మవరం ప్రజలు ముందుకు సాగుతున్నారని అన్నారు. జన్మదినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ మంత్రివర్యుల పట్ల గౌరవం, అభిమానాన్ని వ్యక్తం చేస్తూ, ఆయన నిరంతరం ప్రజాసేవలో విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ %-% సత్యకుమార్ యాదవ్ రాష్ట్ర రాజకీయాల్లో ఒక నూతన దిశను చూపిస్తూ, సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. మంత్రివర్యుల పుట్టినరోజు ప్రతి కార్యకర్తకు ప్రేరణ కలిగించే రోజు అని అభిప్రాయపడ్డారు.ఆశ్రమం నిర్వాహకులు, సీనియర్ జర్నలిస్ట్ ఎల్. పి. చంద్ర మంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

# వ్యసనం నుండి పునరావాసం పొందిన వ్యక్తులపై కరుణ చూపాలి

- ఇండ్లాస్ శాంతివన్‌లో మానసిక ఆరోగ్యం - వ్యసనంపై అవగాహన పెంచడం కార్యక్రమం
- త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి



**అంకుశం న్యూస్ విజయవాడ సెప్టెంబర్ 16:** మాదక ద్రవ్యాలు, మద్యపాన వ్యసనానికి చికిత్స పొందిన తర్వాత పునరావాసం పొందిన వ్యక్తులు వారి కుటుంబాలకు తిరిగి వచ్చినప్పుడు వారి పట్ల కరుణ, సహనంతో వ్యవహరించాలని త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేన రెడ్డి సమాజానికి విజ్ఞప్తి చేశారు. వారు "పిల్లల మాదిరిగానేష ఉంటారని, సమాజంలో సజావుగా తిరిగి కలిసిపోవడానికి వారికి మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన నొక్కి చెప్పారు. విజయవాడ రూరల్ మండలం నున్నలోని ఇండ్లాస్ శాంతివన్‌ను ఏర్పాటు చేసి 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శాంతివన్‌ను త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి మంగళవారం సందర్శించారు. తొలిసారిగా నున్న వచ్చిన ఆయనకు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు, డైరెక్టర్లు డాక్టర్ ఇండ్ల రామ సుబ్బారెడ్డి, డాక్టర్ ఇండ్ల విశాల్ రెడ్డి, నున్న పిఎసిఎస్ అధ్యక్షుడు కలకోటి శ్రీనివాస్ రెడ్డి, భూముల బాలశేఖర్ రెడ్డి, పోలారెడ్డి సాంబి రెడ్డి తదితర నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్ ప్రస్తుతం కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులతో సంభాషించారు, వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు, తరువాత - మానసిక ఆరోగ్యం - వ్యసనం-పై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. అవగాహన సదస్సులో త్రిపుర గవర్నర్ ఇంద్రసేన రెడ్డి మాట్లాడుతూ, మానసికంగా బాధపడుతున్న, వ్యసనానికి గురైన రోగులకు పునరావాసం కల్పించడంలో డాక్టర్ రామసుబ్బారెడ్డి, డాక్టర్ విశాల్ రెడ్డి చేసిన అంకితభావ సేవలను ప్రశంసించారు. మానసిక రుగ్మతలు తరచుగా జీవసంబంధమైన కారకాల వల్లనే కాకుండా నిరుద్యోగం, ఒత్తిడి, పనులపై దృష్టి లేకపోవడం వల్ల కూడా సంభవిస్తాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ అర్థవంతమైన పనిలో పాల్గొనాలని, చికిత్స అనంతరం కోలుకున్న రోగులు వ్యసనాన్ని ఎదుర్కొంటున్న ఇతరులకు సలహా ఇవ్వడానికి కూడా ముందుకు రావాలని ఆయన కోరారు. కుటుంబ కౌన్సెలింగ్ పాత్రను కూడా ఆయన నొక్కిచెప్పారు, తల్లిదండ్రులు , బంధువులకు సరైన మార్గనిర్దేశం చేయాలన్నారు. వారు రోగులకు వారి గతాన్ని పదే పదే గుర్తు చేయవద్దని, నిర్మాణాత్మక కార్యకలాపాలను చేపట్టేలా వారిని ప్రోత్సహించాలని ఆయన కుటుంబాలకు సూచించారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు మాట్లాడుతూ, వ్యసనపరులు ముందుగా మాదకద్రవ్య దుర్వినియోగం వల్ల కలిగే ప్రమాదాలను వ్యక్తిగతంగా గ్రహించి చికిత్స పొందాలని చెప్పారు. యువతను చెడగొడుతున్న గంజాయి, ఇతర మత్తు పదార్థాల సరఫరాపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. మాదకద్రవ్యాలు, గంజాయి అక్రమ రవాణాపై ఎన్డీఏ సంకీర్ణ ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంటోందని కూడా ఆయన హైలైట్ చేశారు. ప్రముఖ మనోరోగ వైద్యుడు డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి ఇండ్ల శాంతివన్ దశాబ్ద కాలంగా వేలాది మంది రోగులకు సేవ చేస్తున్నారని గుర్తు చేసుకున్నారు. చిన్న వయసులోనే తన కెరీర్‌ను ప్రారంభించి, ఇప్పటికే 5,000 మందికి పైగా రోగులకు చికిత్స అందించి, మనోరోగచికిత్సలో విద్యాపరమైన చొరవలతో రోగి సేవను సమతుల్యం చేసిన డాక్టర్ విశాల్ రెడ్డిని ఆయన ప్రశంసించారు. డాక్టర్ విశాల్ రెడ్డి మాట్లాడుతూ, మాదకద్రవ్యాలు, మద్యపాన వ్యసనం, ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ యొక్క భయంకరమైన పెరుగుదలను ప్రస్తావించారు. ఇది యువతను నిరాశ, దూకుడు, ఆత్మహత్య ప్రయత్నాలలోకి నెట్టివేస్తుందని ఆయన అన్నారు. ఒకసారి బానిసైన తర్వాత, సరైన జోక్యం లేకుండా వ్యక్తులు దానిని విడిచిపెట్టడం చాలా కష్టమని ఆయన చెప్పారు. ఇండ్లాస్ శాంతివన్‌లో కౌన్సెలింగ్, పునరావాసం ద్వారా, అంకితభావంతో కూడిన సిబ్బంది మద్దతుతో చాలా మంది రోగులు సాధారణ జీవితానికి తిరిగి వస్తున్నారన్నారు.

# పందలపాక ఉన్నత పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవ వేడుకలు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 16:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం పందలపాక శ్రీ పడాల పెద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో వ్యాయామదర్శకులు ద్వారంపూడి యువ రాజారెడ్డి మరియు సైన్స్ ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఉదయం విద్యార్థులకు ఓజోన్ పొర పై అవగాహన కల్పించి చిత్రలేఖన ఉపాధ్యాయులు మూర్తి ఆధ్వర్యంలో ఓజోన్ పరిరక్షణ మన అందరి బాధ్యత అనే అంశంపై పోటీలు నిర్వహించి లయన్స్ క్లబ్ గొల్లలమామిడాడ శ్రీ సూర్య సౌజన్యంతో విజేతలకు మెడల్స్ ప్రశంస పత్రాలను అందజేశారు మధ్యాహ్నం ఓజోన్ పరిరక్షణపై అవగాహన ర్యాలీ మానవహారం నిర్వహించి పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు విద్యార్థులు $O_3$ ఆకృతిలో చేసిన విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి సూర్యుడు నుండి అతినీలలోహిత కిరణాలు భూమిని నేరుగా తాగకుండా ఓజోన్ పొర రక్షణగా నిలుస్తుందని నేడు రేడియోధార్మిక పదార్థాలు వాతావరణంలో ఎక్కువగా కలవడం వల్ల ఓజోన్ పొర దెబ్బతింటుందని ప్రతి ఒక్కరూ దీనికి బాధ్యతగా మొక్కలు నాటాలని నాటుటతోపాటు వాటిని పరిరక్షించాలని అందుకే అవగాహన కోసం గొడుగులు చేత పట్టి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కోనాల సత్తిరాజు ఉపాధ్యాయ ప్రతినిధి కర్రి వీర్రెడ్డి ఉపాధ్యాయులు చిలుకూరి శ్రీనివాసు ఆదినారాయణ వెంకటరమణ పనిసి రెడ్డి వీరభద్రం సుగుణ లీల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## భక్తులకు మరింతగా సేవ చేసేందుకు కృషి

- టీటీడీ ఈవోకు శుభాకాంక్షలు తెలిపిన టిటిడి పాలక మండలి
: టిటిడి ఈవో





**అంకుశం న్యూస్ తిరుమల సెప్టెంబర్ 16:** టీటీడీ ఈవోగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన అనిల్ కుమార్ సింఘాల్ కు టిటిడి పాలక మండలి చైర్మన్ బీ.ఆర్.నాయుడు, పాలకమండలి సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. తిరుమలలోని అన్నమయ్య భవన్ లో మంగళవారం టిటిడి పాలక మండలి సమావేశం జరిగింది. టిటిడి ఈవోగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారి బోర్డు సమావేశానికి హాజరైన ఈఓను టిటిడి చైర్మన్, సభ్యులు స్వాగతించి, అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గతంలో ఈఓగా పనిచేసిన అనిల్ కుమార్ సింఘాల్ కు ఉన్న అనుభవం భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించడంలో, టీటీడీని అభివృద్ధి దిశగా నడిపించడంలో ఉపయోగపడుతుందని పాలకమండలి సభ్యులు ఆకాంక్షించారు. టీటీడీ ఈవోగా రెండవసారి అవకాశం ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులునారా చంద్రబాబు నాయుడు గారికి అనిల్ కుమార్ సింఘాల్ కృతజ్ఞతలు తెలిపారు. బోర్డు సలహాలు, సహకారంతో భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తానని ఈవో తెలిపారు. అంతకుముందు టిటిడి చైర్మన్ మరియు బోర్డు సభ్యులు ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ను సన్మానించారు.

# జిల్లా అభివృద్ధి లక్ష్యంగా కలిసి పని చేద్దాం...






- ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ
- ప్రజలకు చేరువగా మెరుగైన పాలన అందించాలి.
- జడ్పీ చైర్మన్ శ్రీమతి బోయ గిరిజమ్మ.
- జడ్పీ సాధారణ సర్వ సభ్య సమావేశం లో వెల్లడి.

**అంకుశం న్యూస్అనంతపురం ,సెప్టెంబర్ 16:-** జిల్లా అభివృద్ధి లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేద్దామని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ కోరారు. మంగళవారం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ని సమావేశ భవనంలో 14వ జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జడ్పీ అధ్యక్షులు బోయ గిరిజమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ, శ్రీ సత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ , జడ్పిటిసిలు ఎంపీపీలు తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి ముందుగా గత సమావేశంలో జరిగిన సమస్యల పరిష్కారాలు అలాగే అభివృద్ధి ,ప్రగతి అంశాలపై సభ్యుల సమక్షంలో చర్చించారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జడ్పీ సమావేశాలు ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా ఉండాలని సూచించారు. అలాగే రాజకీయాలకు అతీతంగా సంక్షేమ ఫలాలను అర్హులకు అందే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లా అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అమలవుతున్న ప్రభుత్వ వివిధ పథకాలలో సత్ఫలితాలు సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమిష్టి కృషితో జిల్లా అభివృద్ధి లక్ష్యంగా కలిసి పని చేద్దామని ఎంపీ పేర్కొన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ ప్రజలకు చేరుగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సంబంధిత శాఖ అధికారులు ప్రజలకు సేవలు అందించాలన్నారు. ముఖ్యంగా వ్యవసాయం, నీటిపారుదల, విద్యా ,వైద్యం ఇల్లా నిర్మాణాల పనులు, ప్రజా పంపిణీ వ్యవస్థ, మౌలిక వసతుల కల్పన ఉపాధి హామీ పనుల కల్పన తదితర అంశాలపై సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక దృష్టిని సారించి జిల్లా అభివృద్ధి కి తోడ్పాటు అందించాలన్నారు. జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అలాగే ప్రజా సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గుమ్మగట్ట ఎంపీపీ భవాని మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో మూడు లక్షల ఎకరాల వరకు వరి సాగు ఉన్నదని దాదాపుగా ఎరువు కొరతలేకుండా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. అలాగేఅనంతపురం జిల్లాలోమంజురు అయిన ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి చేసి పేద బలహీన, బడుగు వర్గల విద్యార్టులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం బుక్కరాయసముద్రం జడ్పిటిసి నీలం భాస్కర్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు లబ్ధి చేకూరి విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు బదులుగా ఎంపీ గారు మాట్లాడుతూ రాష్ట్రం యొక్క ఆర్థిక పరిస్థితి ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోందనిఒక్కొక్కటిగా ఒకవైపు సంక్షేమ పథకాలు మరోవైపుఅభివృద్ధి పనులు సమానంగా అమలు అయ్యేలాగా ప్రభుత్వ%శీ% పనిచేస్తున్నట్లు ఎంపీ తెలిపారు.తప్పకుండా సమస్యని పరిష్కారం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో శివశంకర్ డిప్యూటీ సీఈఓ వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వస్థ నారి - స్వశక్త్ పరివార్ అభియాన్ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

- మహిళ ఆరోగ్యమే- బలమైన కుటుంబానికి పునాది





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 16:** రంగంపేట ఎంపీడీఓ కార్యాలయంలో మరియు అనపర్తి మండలం రామవరంలో "మహిళ ఆరోగ్యం - బలమైన కుటుంబానికి పునాది" లక్ష్యంతో "స్వస్థ నారి - స్వశక్త్ పరివార్ అభియాన్" సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించే కార్యక్రమానికి సంబంధించి వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో వైద్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నేత మధు యాష్కికి తీవ్ర అస్వస్థత..!



**హైదరాబాద్:** కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ మధు యాష్కి గౌడ్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబును కలిసేందుకు సచివాలయం లోని ఆయన పేషీకి మధు యాష్కి వచ్చారు. అదే సమయంలో మధు యాష్కికి ఛాతిలో నొప్పి రావడంతో ఒక్కసారిగా కుప్పకూలి పోయాడు. దీంతో, అప్రమత్తమైన కాంగ్రెస్ నేతలు, సిబ్బంది కలిసి మధు యాష్కిని చికిత్స నిమిత్తం గచ్చిబౌలి లోని ఏఐజీ ఆస్పత్రికి తరలించారు. మధు యాష్కి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.. (VG)

## ఘనంగా సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ..

- పూలే ఆశయ సాధనకై కృషి చేయాలి....
- జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ.
- మహిళా చైతన్య దీప్తి సావిత్రిబాయి పూలే...
- ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ





**అంకుశం న్యూస్అనంతపురం, సెప్టెంబర్ 16:-** జ్యోతిబా పూలే దంపతుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల సాధనకు సమాజంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా పరిషత్ చైర్పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో జడ్పీ చైర్మన్ తన సొంత నిధులతో 6 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, శాసన మండలి సభ్యురాలు మంగమ్మ ,విశిష్ట అతిథులుగా అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ , శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పలువురు ఎంపీపీలు జడ్పీటీసీలు బీసీ సంఘాల ప్రతినిధులు వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు. తొలుత పూజా కార్యక్రమం నిర్వహించి శిలాఫలకాలను ప్రారంభించారు. అనంతరం మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహం ప్రక్కనే ఏర్పాటుచేసిన స్వర్గీయ శ్రీమతి సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ లాంఛనంగా ఆవిష్కరించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని పీడిత వర్గ స్త్రీల అభివృద్ధికి ఆ మహనీయురాలు చేసిన కృషి ఎంత గొప్పదని పేర్కొన్నారు. ముఖ్యంగా కోట్లాది మంది పిల్లలకు అక్షరాలు నేర్పిన ఆదిదంపతులుగా భారతీయ సమాజంపై చెరగని ముద్ర వేసుకున్న పూలే దంపతులను చరిత్ర ఎప్పటికీ మరువదన్నారు. జ్యోతిబా పూలే ఒక గొప్ప సంస్కర్తగా జడ్పీ చైర్మన్ కొనియాడారు. మహిళా హక్కుల కోసం తన జీవితాన్ని త్యాగం చేసినట్లు తెలిపారు. స్వాతంత్ర ఉద్యమంలో తొలి మహిళ ఉద్యమ కారిణిగా, గొప్ప రచయిత్రిగా, సామాజిక కార్యకర్తగా గుర్తింపబడినట్లు పేర్కొన్నారు. నేటి తరం ఆమె త్యాగాలను తెలుసుకొని స్ఫూర్తి పొందాలన్నారు. ఆనాడు వివక్షకు గురవుతున్న మహిళలకు విముక్తి కల్పించిన గొప్ప యోధురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. మహిళల అభివృద్ధికి ఆమె చేసిన కృషి చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖింపబడుతుందన్నారు. 18 73 లో తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలేతో కలిసి సత్యశోధన సమాజాన్ని ప్రారంభించారని జడ్పీ చైర్మన్ తెలిపారు. తద్వారా సమాజంలో మహిళలకు జరుగుతున్న అనేక దురాగతలను రూపుమాపడానికి కృషి చేశారన్నారు. సావిత్రిబాయి అనేక సామాజిక సమస్యలపై కూడా అలుపెరుగని పోరాటం చేసి స్త్రీలను చైతన్య పరచడానికి 18 52లో మహిళా సేవా మండల్ అనే మహిళా సంఘాన్ని స్థాపించి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు
బీసీ సంక్షేమానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందనిజిల్లా పరిషత్ చైర్పర్సన్ పేర్కొన్నారు. అంతకుముందు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మనదేశంలో ఆడపిల్లల చదువు వాళ్ళ అభివృద్ధి గురించి మాట్లాడుకోవాలంటే ముందుగా గుర్తుకు వచ్చేది సావిత్రిబాయి పూలే అని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు. ఆ రోజుల్లో దేశంలో చాలామంది మహిళలు చదువు ,సంపద వంటి సమస్త హక్కులు నిరాకరించబడి అంధకారంలోకి నెట్టబడ్డారని ఈ మానవ నిర్మిత అడ్డుగోడలను ఎదిరించిన మొట. వితంతు పునర్వివాహాల కోసం కృషి చేశారని కళాశాలలో విశ్వవిద్యాలయాలను స్థాపించి సమాజంలో ప్రతి ఒక్కరికి అక్షరాస్యత ప్రాధాన్యతను కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో శివశంకర్ డిప్యూటీ సీఈఓ వెంకటసుబ్బయ్య, పలువురు ఎంపీపీలు జడ్పీటీసీలు వివిధ శాఖల అధికారులు బీసీ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.